CS (MAIN) Exam:2016

M-ESC-D-TLG

తెలుగు/TELUGU

పేపరు II/Paper II

(సాహిత్యం)/(LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ట మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నా పత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటికైనా** ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టి వేయక పోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** from each section.*

The number of marks carried by a question/part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu Script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. ఈ క్రింది పద్యాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : *10×5=50*

(a) క్రింది పద్యంలోని భావజాలం ఈ కాలానికి సరిపడేదేనా ? వ్యాఖ్యానించండి. *10*

ఎట్టి సాధ్వులకును బుప్పిన యిండ్లను ! బెద్దకాలమునికి తద్ద తగదు;
పమలకడన యునికి సతులకు ధర్మువు; సతుల కేడుగడయుఁ బతుల చూవె

(b) క్రింది పద్యంలోని 'ధ్వని' విశేషాలు వివరించండి. *10*

అంతలుసేసిపోనడచి యక్కట సంజయు చేతఁ జెప్పిపు
త్తైంతురె ? యిట్టి యూఱట మదింబ్రియ మందె యుధిష్ఠిరుండు దా
నంతన యూళులేవురకు నైదు సుయోధనుఁ డిచ్చు నొక్కా ? యీ
కంత కృపావిహీనమతి నాతఁడు నొంచునె యన్నదమ్ములన్ ?

(c) క్రింది పద్యాన్ని సౌందర్య కళాదృష్టితో, ఔచిత్య ద్రష్టితో సమీక్షించండి. *10*

పాటలాంశు జటాభార భాసురుండు
భారవుఁడు వోలెనో లాడె భాస్కరుండు
రాగరక్తచ్ఛటా నిర్ఝర ప్రపూర్ణ
చరమ సంధ్యాశమంత పంచకనదముల

(d) క్రింది పద్యంలోని సామాజిక జీవన వాస్తవికతను వివరించండి. *10*

నీరెత్తు వేళల నీరెత్తుఁ బాదుపా
దునకుఁ గాలువలు పొందుగనమర్చి
త్రవ్వటంబుల తఱిఁ ద్రవ్వటంబులు వెట్టుఁ
దగినట్టి కట్టు గుద్దలి గదించి
యెఱువుఁ జల్లెడు వేళ నెరువు జల్లు, గతాభి
మానుడై గంపలఁ దాన తెచ్చి

Optional Province · optionalprovince.com

యంట్లొత్తు పదమున నంట్లొత్తు, నెలమిగా
న్వించులేఁ గొమ్మలు వంచివంచి
నారు వోయంగ వలయుచో నారువోయు
గొమ్మ నాటంగఁ దగునెడఁ గొమ్మ నాటు
నొకటి విసువక, యంత కంతకును హెచ్చు
హాళితోడను శాలీనుఁ డవిరతంబు.

(e) క్రింది పద్యంలోని అలంకారాన్ని పేర్కొని ఉక్తి వైచిత్రిని వివరించండి. *10*

అయవారు చదివించినట్లుగాఁ జదువక
మఱి కొట్టి తిట్టక వెఱపుఁ గొనక
తనయుఁడెంతో పరధ్యానంబుగా నున్నఁ
దండ్రి వల్దని చెప్పఁ దగఁడె ధాత్రి
నీకుఁగోపంచేమి న్న రహరి రూపంబున
స్తంభంబులోఁ బుట్టి చటులనేత్ర
దంష్ట్రానఖప్రభ దహన కీలలఁ బోలి
భగ్గురనంగఁ బైఁ బడి హిరణ్య
కశిపుఁదునుమాడి ప్రహ్లాదుఁ గరుణినేలి
తందరి కసహ్యమయ్యె నిన్నపుడె కనఁగ,
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్ర దేవ !

Optional Province · optionalprovince.com

Q2. (a) దుష్యంత చరిత్రలో శకుంతల వ్యక్తిత్వ విశిష్టతను వివరించండి. *20*

(b) గుణనిధి కథలోని తల్లి ఆరాటంలోని ఉచితాను చితాలను సమీక్షించండి. *20*

(c) "సుగాత్రి శరీరస్పృహ గల స్త్రీ" – చర్చించండి. *10*

Q3. (a) 'కృష్ణరాయబారం' లో యుద్ధం గురించి ధర్మరాజు దృక్పథం ఏమిటో వివరించండి. *20*

(b) మొల్ల రామాయణ అవతారిక పురుష కవుల కావ్యావతారికల కంటే ఎలా భిన్నమైందో నిరూపించండి. *20*

(c) దుష్యంతుడి ప్రవృత్తిలోని పిత్రస్వామిక రాచరిక స్వభావాన్ని వివరించండి. *10*

Q4. (a) సుగాత్రీ శాలీనుల కథ శ్రమైక జీవన సౌందర్యానికి పట్టం కట్టిన తీరు వ్రాయండి. *20*

(b) కృష్ణ రాయబారంలోని ద్రౌపది ఉపన్యాస శిల్ప విశిష్టతను వివరించండి. *20*

(c) ఆంధ్రనాయక శతకంలోని వక్రోక్తి మాధుర్యాన్ని వివరించండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. ఈ క్రింది కవితా భాగాలను సూచించిన విధంగా విశ్లేషించండి : *10×5=50*

(a) ఈ క్రింది పద్యాన్ని అలంకార రసదృష్టితో వ్యాఖ్యానించండి. *10*

తెనుఁగు పొలాలఁబోని గదిదేరిన బంటుల కాలిదుమ్ము న
ల్లని పెనుభూతమై గగన లంబినియై పెనుగాలి రేఁగి ముం
దునకు వెలార్చగాఁ బడుటతో నహపానుని రాజ్యలక్ష్మితే
జను దొరఁగెన్ పయిన్ తెనుఁగు శూరులు రాజ్యము చొచ్చినంతలో

(b) గతితార్కిక చారిత్రక ద్రక్పథం నుండి ఈ క్రింది కవితా భాగాలను వ్యాఖ్యానించండి : *10*

ఏ దేశచరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం ?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం
నరజాతి చరిత్ర సమస్తం
పరస్పరాహరణోద్యోగం :
నరజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహ సిక్తం.
భీభత్సర సప్రధానం
పిశాచగణ సమవాకారం !
నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకు తినడం.

Optional Province · optionalprovince.com

బలవంతులు దుర్బల జాతిని
బానిసలను కావించారు
నర హంతలు ధరాధిపతులై
చరిత్రమున ప్రసిద్ధి కెక్కిరి.
రణరంగంకాని చోటు భూ
స్థలమంతా వెదకిన దొరకదు
గతమంతా తడిసె రక్తమున
కాకుంటే కన్నీళులతో.

(c) ఈ క్రింది పద్యాన్ని సామాజిక మత కోణం నుండి వ్యాఖ్యానించండి. *10*

ప్రతిమల పెండ్లిసేయుటకు వందలు వేలు వ్యయించుఁగానిదు :
ఖిత మతువైన పేదల పకీరుల శూన్యమువైన పాత్రలన్
మెతుకు విదల్ప దీ భరత మేదిని ముప్పది మూఁడు కోట్ల దే
వత లెగవడ్డ దేశమున భాగ్య విహీనుల క్షుత్తు లాఱునే

(d) క్రింది పద్యంలోని భావనాసౌందర్యాన్ని వివరించండి. *10*

ఎలదేటి చిరుపాట సెలయేటి కెరటాల
బడి పోవు విఱికన్నె వలపువోలె
తీయని మల్లెపూదేనె సోనలపైని
తూగాడు తలిరాకు దోనెవలె
తొలి ప్రొద్దు తెమ్మెర త్రోవలో పయనమై
పరువెత్తు కోయిల పాటవోలె

Optional Province · optionalprovince.com

వెల్లువవై పారు వెలది వెన్నెలలోన
మునిగిపోయిన మబ్బుతునుకవోలె
చిరుత తొలకరి వానగా చిన్నిసోనగ
పొంగి పొరలెడు కాల్వగా నింగికెగయు
కడలిగా పిల్లనగ్రోవిని వెడలు వింత
తీయదనమల లీనమై పోయె నెడద.

(e) ఈ క్రింది కవితాభాగాలను మనస్తత్వ పరిశీలనా దృష్టితో వ్యాఖ్యానించండి. *10*

ఇన్ని నాళ్ళుగ నా యెదను దహి
యించు బాధను దాచి యుంచితి
ఈ దినమ్మున మాత్రమన్నా !
ఏలకో చలియించిపోయితి
రేడు నా అంతఃపురమునకు
రాడనెడు దుఃఖమ్ముకన్నను
రాచగద్దెను విడిన వార్తయె
రంపమునగోసినది తండ్రీ !
ఆట కత్తెల నాదరించుట
అధిపులకు ధర్మమ్మెకానీ
వారి యడుగుల మ్రోల బ్రతుకును
ధార వోయుట యేటి న్యాయము ?
కేళికామందిరము కన్నను
ఓలగమ్ము పవిత్రమ్మైనది
వ్యక్తి కన్నను దేశ సాభా
గ్యమ్ము ఆదర పాత్రమైనది.

Optional Province · optionalprovince.com

Q6. (a) నవకవిత, ఋుక్కులు, కవితా ఓ కవితా, ప్రతిజ్ఞ కవితలు ఆధారంగా శ్రీ శ్రీ కవిత్వ దృక్పథాన్ని వివరించండి. *20*

(b) 'శారద లేఖలు' లో సామాజిక సాంస్కృతిక అంశాలపట్ల స్త్రీల కోణం ఆవిష్కరించబడిన తీరు వ్రాయండి. *20*

(c) పెద్ద మసీదు కథను వర్తమాన మతభావ సంఘర్షణ నుండి విశ్లేషించండి. *10*

Q7. (a) 'గబ్బిలం' ఆధారంగా దేశీయ చరిత్ర సంస్కృతుల పట్ల జాఘువా దృక్పథాన్ని వివరించండి. *20*

(b) "భయానికీ మంచికీ పొందికలేదు. పిరికి వారెవరూ కూడా మంచి వారు కాజాలరు –" అన్న రావిశాస్త్రి అభిప్రాయాన్ని అల్పజీవి నవల ఆధారంగా నిరూపించండి. *20*

(c) దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వంలో స్వేచ్ఛాభావన గురించి వ్రాయండి. *10*

Q8. (a) మధ్యతరగతి చిరుద్యోగ జీవన వేదనలను ఎన్.జి.వో. నాటకం ప్రతిఫలించిన తీరును వివరించండి. *20*

(b) గురజాడ కథల ద్వారా ఆయన సంస్కరణ దృక్పథాన్ని నిర్ధారించండి. *20*

(c) అల్పజీవి నవలలో 'ఆత్మ న్యూనతాభావం' పాత్రను సమీక్షించండి. *10*

Optional Province · optionalprovince.com